
సరస్వదేవిగా సంజయ్‌నగర్ నల్లపోచమ్మ


సరస్వతీ దేవిగా జమ్మిచెట్టు దుర్గమాత


లాల్‌దర్వాజా మహంకాళి ఆలయంలో..


విక్టరి ప్లేగ్రౌండ్‌లో పూజలు చేస్తున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్


సరస్వతి దేవిగా మీరాలంమండి అమ్మవారు


గౌలిపురా సీబీజీ క్వార్టర్స్ గాలి పోచమ్మ ఆలయ ఆవరణలో..


చండీయాగంలో చైర్మన్ సాయి సచిన్, వెంకటేష్


అన్నపూర్ణ దేవీ అలంకరణలో జగదాంబ అమ్మవారు


చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న భక్తులు ప్రవల్లిక చందర్

సరస్వతీ.. నమస్తుభ్యం


దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలో కనులపండువగా కొనసాగుతున్నాయి. బుధవారం అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చలు నిర్వహిస్తున్నారు. 7వ రోజు అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరించారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం


జియాగూడ మహంకాళి


ఉప్పుగూడలో..


సరస్వతీదేవిగా హరిబౌళి మాత్రేశ్వరీ మహంకాళి


ఊంజల్ సేవలో సుల్తాన్‌షాహీ అమ్మవారు


హైదరాబాద్ విద్యాశాఖ ఆధ్వర్యంలో..


టోలిచౌకీలో..


గోల్కొండ రిసాలబజార్‌లో..


క్రాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


రిసాలబజార్‌లో శ్రీకాంత్‌చారికి సన్మానం


ఉస్మానియా ఆసుపత్రిలోని పథలాజీ విభాగంలో..


ఇమాంపురా ఎన్‌బీఎస్‌లో.. కార్పొరేటర్ దర్శన్, మధిర సత్యనారాయణ, లక్ష్మీనారాయణ


లంగర్‌హౌస్‌లో అన్నదానం చేస్తున్న కృష్ణ, స్వప్నకుమారి దంపతులు


తొమ్మిది అవతారాల అలంకరణలో ఇంద్రాణి మహా విద్యాలయ్ విద్యార్థినులు


కార్వాన్‌లో ధార్మిక్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి సన్మానం


లాల్‌దర్వాజా గణేష్‌నగర్‌లో.. కాంగ్రెస్ నేత పర్వతాల రాజేందర్


భక్తులకు ఖజానా పంపిణీ చేస్తున్న చైర్మన్ గాజుల అంజయ్య


అమ్మవారికి వెండి ఆభరణాలు అందిస్తున్న ఉప్పరపల్లి నవీన్ కుటుంబ సభ్యులు


గుడిమల్కాపూర్ దుర్గామాత ఆలయంలో చండీ హోమం


ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అవార్డు అందజేస్తున్న సొసైటీ కార్యదర్శి సురేందర్‌రెడ్డి, చీఫ్ కన్వీనర్ గోవింద్‌రాఠి


దాండియా వేడుకల్లో బీజేపీ నాయకుడు సుమిత్ రాఠి తదితరులు


కట్టమైసమ్మ ఆలయంలో..రాష్ట్ర ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ తదితరులు


ధూల్‌పేట్‌లో..గోషామహల్ బీఆర్ఎస్ నాయకుడు ఆల పురుషోత్తమ్‌రావు తదితరులు

వైభవంగా ఆయుధ పూజలు

విజయనగర్‌కాలనీ: దసరాను పురస్కరించుకొని బుధవారం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లలో వైభవంగా ఆయుధ పూజలు నిర్వహించారు. విజయనగర్‌కాలనీ ప్రాంతంలోని శాంతినగర్, సనత్‌నగర్, ఖైరతాబాద్, విజయనగర్‌కాలనీ, మల్లేపల్లి ప్రభుత్వ ఐటీఐలలో పూజలు ఘనంగా నిర్వహించారు. సనత్‌నగర్ ప్రభుత్వ ఐటీఐలో జరిగిన ఆయుధ పూజల్లో శాంతినగర్, సనత్‌నగర్, ఖైరతాబాద్ ప్రభుత్వ ఐటీఐల ప్రిన్సిపల్స్ పసుపులేటి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, కందిమళ్ల వేమారెడ్డి పాల్గొని పూజలు చేశారు.


సనత్‌నగర్ ప్రభుత్వ ఐటీఐలో..


పూజల్లో ఆడిట్ శాఖ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు

స్టేట్ ఆడిట్ శాఖలో..

సుల్తాన్‌బజార్: స్టేట్ ఆడిట్ శాఖలు ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. ఆడిట్ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు హాజరై మాట్లాడుతూ..విజయదశమికి ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఆయుధ పూజ నిర్వహిస్తున్నామని తెలిపారు. స్టేట్ ఆడిట్ శాఖ డిప్యూటీ జాయింట్ డైరెక్టర్లు అజయ్, దాక్షారామ, డిప్యూటీ డైరెక్టర్లు రేవతి, పవన్‌కుమార్, వెంకటేశ్వర్ల పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కృషి

గోల్కొండ: కార్వాన్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. తమ ఫిర్యాదులపై స్పందించి సమస్యలను పరిష్కరించినందున వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు బుధవారం ఆయనను మెరాజ్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడు కట్టుబడి ఉంటానన్నారు. సమస్యలు తెలుసుకునేందుకు తాను ప్రత్యేకంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పాదయాత్రలు చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ నాయకులు సయ్యద్ ఆజామ్ తదితరులున్నారు.


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

గోప్రతిష్ట భారత్ యాత్ర సంతోషదాయకం



గన్‌ఫౌండ్రీ: గో ప్రతిష్ట ధ్వజస్థాపన భారత్‌యాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఆనందదాయకమని బజరంగ్ సేనా రాష్ట్ర నాయకుడు ఎన్ఆర్.లక్ష్మణ్‌రావు అన్నారు. బుధవారం రవీంద్రభారతిలో గోప్రతిష్ట ఆందోళన్ కార్యక్రమంలో పాల్గొన్న జగద్గురు శంకరాచార్య స్వామి, అవిముకుటేశ్వరానంద సరస్వతి స్వామిని కలిసి గోమాత విగ్రహాన్ని, గధను బహూకరించారు. బజరంగ్‌సేనా నాయకులు వినయ్ తివారి, రఘు, ఆదిత్య, నరేష్ పాల్గొన్నారు.

పట్నం మహేందర్‌రెడ్డికి సన్మానం



అఫ్జల్‌గంజ్: చీఫ్ విప్‌గా నియమితులైన ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పోల్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆదిమూలం శంకర్, వినయ్‌రాజ్, శివకుమార్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి హౌస్ అరెస్టు

చార్మినార్: చార్మినార్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీని బుధవారం మీర్‌చౌక్ పోలీసులు పురానీహవేలీలో హౌస్ అరెస్టు చేశారు. ఎల్బీ స్టేడియంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి కొలువుల పండుగ కార్యక్రమం సందర్భంగా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నగరంలోని సీనియర్ బీఆర్ఎస్ నాయకులను సంబంధిత పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఇందులో భాగంగా పురానీహవేలీలోని మహ్మద్ సలావుద్దీన్ లోధీ ఇంటికి వెళ్లిన మీర్‌చౌక్ పోలీసులు ఇంటి నుంచి బయటికి రాకుండా హౌస్ అరెస్టు చేశారు.

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు



యాకుత్‌పురా: ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిబంధనలకు విరుద్ధంగా ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించామని మీర్‌చౌక్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ నయీముద్దీన్ తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన సిబ్బందితో కలిసి సాలార్‌జంగ్ మ్యూజియం నుంచి ఎంజీబీఎస్ వరకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాహనదారులు, వాణిజ్య సముదాయల వారు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా కొత్తగా పైప్‌లైన్

చార్మినార్: పిల్లిగుడిసెల్ డబుల్ బెడ్‌రూం కాలనీ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా రూ.5 లక్షలతో కొత్తగా పైప్‌లైన్ ఏర్పాటు చేయించినట్లు జలమండలి డైరెక్టర్ (ఆపరేషన్)-1 శ్యాంసుందర్ నాయక్ తెలిపారు. మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఆదేశాల మేరకు కొత్తగా తాగునీటి పైప్‌లైన్ వేశామన్నారు. మొన్నటి వరకు 141 కుటుంబాలు మాత్రమే ఇక్కడ నివాసం ఉండే వారని.. మూసీ సుందరీకరణలో భాగంగా చాదర్‌ఘాట్‌లోని శంకర్‌నగర్ బస్తీ వాసులను పిల్లిగుడిసెల్ 2బీహెచ్‌కే డిగ్నిటీ హౌసింగ్ కాలనీకి తరలించడంతో ప్రస్తుతం 288 కుటుంబాలుంటున్నాయని..వీరి సౌకర్యార్థం కొత్తగా పైప్‌లైను వేశామన్నారు. జలమండలి డీజీఎం మరళీ మనోహర్, చంచల్‌గూడ జలమండలి మేనేజర్ నవీన్, కాలనీ అధ్యక్షుడు సయ్యద్ మస్తాన్, ఉపాధ్యక్షులు పిల్లి గణేష్, ప్రధాన కార్యదర్శి మన్సూర్, సంయుక్త కార్యదర్శి మహ్మద్ తాహెర్ అలీ, యూసుఫ్, ఘనీ తదితరులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న జలమండలి అధికారులు

స్పీకర్‌కు ఆహ్వానం

చాంద్రాయణగుట్ట: లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఆలయ మాజీ చైర్మన్ కె.వెంకటేష్ ఆహ్వానించారు. అసెంబ్లీలోని ఆయన కార్యాలయంలో బుధవారం కలిసి శాలువాతో సన్మానించారు. ఉత్సవాలకు తప్పనిసరిగా వస్తానని ఆయన హామీ ఇచ్చారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను సన్మానిస్తున్న వెంకటేష్

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అబిడ్స్: సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంగళ్‌హాట్ కార్పొరేటర్ శశికళకృష్ణ అన్నారు. బుధవారం ఆమె కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో 34 షాదీ ముబారక్, నాలుగు కల్యాణలక్ష్మి చెక్కులను ఆమె లబ్ధిదారులకు అందజేశారు.

బతుకమ్మ సంబురాలు

అబిడ్స్: హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జోరుగా నిర్వహించారు. గన్‌ఫౌండ్రీలోని డీఈఓ కార్యాలయంలో టీఎస్జీటీఎస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కేఆర్.రాజ్‌కుమార్, కార్యదర్శి భాస్కర్, కోశాధికారి ప్రేమ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు చేపట్టారు. విద్యాశాఖ కార్యాలయంలోని సిబ్బంది, ఉద్యోగులు తెలంగాణ సంప్రదాయాలను చాటే విధంగా బతుకమ్మ ఆటపాటలతో హోరెత్తించారు. ఈ వేడుకల్లో ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరి జనరల్ ఇ.శ్రీనివాస్, పలు ఉద్యోగ సంఘాల నాయకులు శ్రీనివాస్, వెంకటేష్, సత్యనారాయణ, గోవర్ధన్‌రెడ్డి, శంకర్, శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, సుజాత, గీత, పీఆర్‌టీ జహంగీర్, జయంతిరెడ్డి పాల్గొన్నారు.

హెచ్చార్సీలో..

నాంపల్లి: తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్(హెచ్చార్సీ)లో బుధవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహభరితంగా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబింపజేశారు. ఇందులో భాగంగానే పూలతో బతుకమ్మను అలంకరించి సంప్రదాయ పాటలు పాడుతూ వేడుకలను జరిపారు.

హెచ్చార్సీలో బతుకమ్మ ఆడుతున్న సిబ్బంది

జియాగూడలో..

జియాగూడ: జియాగూడలోని 2బీహెచ్‌కే గ్రౌండ్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇంద్రాణి మహా విద్యాలయ్ స్కూల్ కరస్పాండెంట్ మిథిలేష్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బతుకమ్మ పోటీల్లో విద్యార్థినులు ప్రేమ్‌లతా, పింకీభాయ్, అశ్విత విజేతలుగా నిలిచారు. ఇన్‌చార్జి శ్వేత, హెచ్‌ఓడీ ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ ఆధ్వర్యంలో..

2బీహెచ్‌కే గ్రౌండ్‌లో..